ఈనాడు
epaper.eenadu.net

# అయినా సీఎస్ఈకే

## బీటెక్‌లో ఈ బ్రాంచీకే ఎక్కువ డిమాండ్

- అమెరికాలో పరిస్థితులు మారుతాయని.. మంచి కొలువులొస్తాయన్న ఆశతోనే..



ఈనాడు, హైదరాబాద్: ఐటీ రంగంలో కొన్ని ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ.. అధిక శాతం యువత ఇప్పటికీ బీటెక్‌లో సీఎస్ఈ, అనుబంధ బ్రాంచీలవైపే మొగ్గుచూపుతున్నారు. ఎప్‌సెట్‌లో వచ్చిన ర్యాంకుతో మంచి కళాశాలల్లో ఈ బ్రాంచీలకు కన్వీనర్ కోటాలో సీటు రాదనుకుంటే మేనేజ్‌మెంట్(యాజమాన్య) కోటాలో రూ.లక్షలు చెల్లించి చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో అనేక ఇంజినీరింగ్ కళాశాలలు ఒక్కో సీటును రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల మేర విక్రయిస్తున్నాయి.

### ఎందుకింత ఆసక్తి?

ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. అలాగే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లొచ్చన్న భావనతో ఎక్కువమంది కోర్ బ్రాంచీలవైపు అంతగా మొగ్గుచూపడం లేదు. ...మిగతా 2లో



ఈనాడు
epaper.eenadu.net



### ఎంత ప్రయత్నించినా బరువు తగ్గట్లేదా?

మీరు ఎంతగా ప్రయత్నించినా బరువు తగ్గడం లేదా? అయితే ఈ పొరపాట్లు చేస్తున్నారేమో ఓసారి చూసుకోండి. ✦ రాత్రి బాగా ఆలస్యంగా నిద్రకు ఉపక్రమించడం ✦ ఆహారంలో తగినంత ప్రొటీన్ తీసుకోకపోవడం ✦ బరువులు ఎత్తకపోవడం ✦ ఒత్తిడిని తగ్గించుకోకపోవడం ✦ నిలకడగా వ్యాయామం చేయకపోవడం

– ఆష్లే రిచ్‌మండ్, ఫిట్‌నెస్ కోచ్

# అయినా సీఎస్ఈకే

(మొదటి పేజీ తరువాయి)

దీంతో వాటిలో ప్రవేశాలు తగ్గుతున్నాయని.. అలాగే 'కోర్' సంబంధిత రంగాల్లో వేతనాలు తక్కువ ఇవ్వడమూ ఇందుకు ఓ కారణమని నిపుణులు చెబుతున్నారు. 'మీ కళాశాలలో లేదా మీకు తెలిసిన కాలేజీలోనైనా సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీల్లో సీటు ఇప్పించండి అంటూ తెలిసినవారు ఫోన్లు చేస్తున్నారు. కన్వీనర్ కోటా కింద కోర్ బ్రాంచీల్లో సీటు వస్తుందని చెబితే అవి వద్దంటున్నారు' అని హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కళాశాల అధ్యాపకురాలు చెప్పారు. 'ఐటీ రంగంలో అవకాశాలకు సంబంధించి అమెరికాలో ప్రస్తుత పరిస్థితులు అంత అనుకూలంగా లేనప్పటికీ.. ట్రంప్ ఇంకా మూడున్నర సంవత్సరాలు మాత్రమే అక్కడ అధికారంలో ఉంటారు. మా అబ్బాయికి బీటెక్ పూర్తయ్యేసరికి మరో నాలుగేళ్లు పడుతుంది. అప్పటికి ఇప్పుడున్నట్లుగా అమెరికాలో పరిస్థితులు ఉండకపోవచ్చు కదా' అని యాజమాన్య కోటా కింద సీఎస్ఈ లేదా అనుబంధ బ్రాంచీల్లో సీటు కోసం ఓ ప్రముఖ కళాశాలలో ప్రయత్నిస్తున్న విద్యార్థి తండ్రి ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై జేఎన్‌టీయూహెచ్ సీనియర్ ఆచార్యుడొకరు మాట్లాడుతూ.. 'ట్రంప్ తన నిర్ణయాలకు కట్టుబడి ఉండటం లేదు. వాస్తవం తెలుసుకొని ఆయన మారిపోతారని ఎక్కువమంది భావిస్తున్నారు' అని చెప్పారు. అలాగే ఏఐ ప్రభావంతో ఐటీలో ఉద్యోగాలు పోతాయని పలువురు చెబుతున్న నేపథ్యంలో.. 'ఏం జరుగుతుందో స్పష్టంగా ఎవరికీ తెలియదు. టెక్నాలజీ నిరంతరం మారుతూనే ఉంటుంది. అందుకనుగుణంగా మారిపోకతప్పదు. ఆ ఉద్దేశంతోనే సీఎస్ఈ బ్రాంచీలను కోరుకుంటున్నాం' అని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మరో విద్యార్థి తండ్రి చెప్పారు. 'ఏఐ ప్రభావం ఉద్యోగాలపై ఎక్కువగానే ఉంటుంది. అందుకుగాను ఉద్యోగులు నిత్యవిద్యార్థుల్లా నైపుణ్యాలను పెంచుకోవడం తప్ప మరో మార్గం లేదు' అని జేఎన్‌టీయూహెచ్ సీనియర్ ఆచార్యుడొకరు చెప్పారు.

### లేదంటే.. డీమ్డ్, ప్రైవేట్ వర్సిటీలకు..!

ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో 30% మాత్రమే యాజమాన్య కోటా ఉంటుంది. దీనికితోడు నాలుగైదు ప్రముఖ కళాశాలలు ఆ సీట్లలో సగం జేఈఈ ర్యాంకుల ఆధారంగా భర్తీ చేస్తున్నాయి. ప్రముఖ కళాశాలల్లో ప్రాంగణ నియామకాలు ఉంటాయన్న ఉద్దేశంతో రూ.లక్షలు ఇచ్చేందుకు తల్లిదండ్రులు ముందుకొస్తున్నారు. లేదంటే రూ.లక్షలు చెల్లించి డీమ్డ్, ప్రైవేట్ వర్సిటీల్లో తమ పిల్లలను చేర్పించేందుకు సిద్ధపడుతున్నారు. వాటిల్లో వేలల్లో సీఎస్ఈ, అనుబంధ కోర్సుల సీట్లు అందుబాటులో ఉంటున్నాయి.

### 'కోర్' బ్రాంచీల్లో ఉన్న సీట్లు సరిపోతాయి..

**- కామాక్షి ప్రసాద్, సంచాలకుడు, అకడమిక్ విభాగం, జేఎన్‌టీయూహెచ్**

కోర్ బ్రాంచీల్లో ఉద్యోగాలు తగ్గాయి. అయినా ఇప్పటికీ చాలామేర కళాశాలల్లో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ బ్రాంచీలున్నాయి. కాకపోతే ఆ సీట్లు బాగా తగ్గించుకున్నాయి. మన అవసరాలకు, ఉద్యోగాలకు ఆ సీట్లు సరిపోతాయి. ప్రస్తుతం కోర్ బ్రాంచీల్లో చదువుతున్నవారు మళ్లీ సాఫ్ట్‌వేర్ వైపు వెళ్లకుండా ఉంటే ఇబ్బందేమీ ఉండదు. సీఎస్ఈ విద్యార్థుల్లో 30% మంది విదేశాలకు వెళుతున్నారు. మరో 30% భారత్‌లో ఉండి ఇతర దేశాల ప్రాజెక్టులు చేస్తున్నారు. మిగిలినవారు మన దేశ అవసరాల కోసం పనిచేస్తున్నారు. కోర్ బ్రాంచీల్లో ఉద్యోగావకాశాలుంటే విద్యార్థులు వాటిని ఎంచుకోవడానికి వెనుకడుగు వేయరు.

### కెరీర్ గైడెన్స్ అవసరం: ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, హెచ్‌సీయూ

ఐటీ రంగంలో ఎక్కువ ప్యాకేజీతో ఎంపికైన కొద్దిమంది గురించే అధికంగా ప్రచారం జరుగుతోంది. దాంతో 'ఐటీ'లో తప్ప అధిక వేతనమిచ్చే ఉద్యోగాలుండవన్న భావనతో అధిక శాతం మంది ఉన్నారు. అవగాహనలోపం కూడా అందుకు కారణం. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచేలా చర్యలు చేపట్టాలి. ఇతర రంగాల నిపుణులు కూడా ఆయా రంగాల్లోని ఉద్యోగావకాశాల గురించి వివరించాలి. కోర్ బ్రాంచీలైతే పాసవడం కొంత కష్టమన్న భావన కూడా విద్యార్థుల్లో నెలకొంది.

## ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో

# తూతూ మంత్రంగా తనిఖీలు

## జేఎన్టీయూకు మేనేజ్మెంట్ల తప్పుడు నివేదికలు



- ఫ్యాకల్టీ, ఫెసిలిటీస్‌ను పట్టించుకోని ఎఫ్ఎఫ్‌సీ కమిటీలు
- డమ్మీ ఫ్యాకల్టీతో తప్పుడు సమాచారం ఇచ్చారని సిబ్బంది ఫిర్యాదులు
- జేఎన్టీయూ అధికారుల చేతివాటంతో పర్మిషన్లు అని ఆరోపణలు

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్యాకల్టీ, ల్యాబ్, ఫెసిలిటీస్ ను పట్టించుకోకుండా కాలేజీలకు అనుగుణంగా రిపోర్టులు ఇచ్చేసినట్టు తెలుస్తున్నది. ఈ విషయంపైపలు కాలేజీల సిబ్బంది..సీఎంవో అధికారులు, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌తో పాటు ఉన్నతాధికారులకూ లేఖలు రాశారు.

మిగతా 5లో

### ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో

# తూతూమంత్రంగా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

జేఎన్టీయూ పరిధిలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ తదితర కాలేజీలకు 2025-26 విద్యాసంవత్సరానికిగానూ గుర్తింపు కోసం గత నెలలో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఎఫ్ఎఫ్ సీ)లను నియమించారు. ఏఐసీఈటీ, రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు అమలు చేస్తున్నారా? లేదా? అనే వివరాలను సేకరించి, వర్సిటీకి ఈ కమిటీలు రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. అయితే, ఒక్కో కమిటీ రోజుకు 3, 4 కాలేజీలను తిరిగి.. వర్సిటీకి రిపోర్టు ఇచ్చాయి. కొన్ని కాలేజీల్లో మాత్రమే లోపాలున్నాయని నివేదిక ఇచ్చారని, వాటిని సరి చేసుకోవాలని కాలేజీలకు లేఖ రాస్తామని ఇటీవల వర్సిటీ వీసీ విలేకరులతో తెలిపారు. అయితే, చాలా కాలేజీల్లో ఎఫ్ఎఫ్ సీలు సరిగా తనిఖీలు చేయలేదని ఫిర్యాదులు అందుతున్నాయి.

**డమ్మీ ఫ్యాకల్టీలు.. తాత్కాలిక ల్యాబ్‌లు**

కాలేజీల్లో బ్రాంచ్‌లు, దానికి అనుగుణంగా ఫ్యాకల్టీ ఉందా? లేదా? వారికి సక్రమంగా జీతభత్యాలు ఇస్తున్నారా? లేదా? అనే వివరాలను ఎఫ్ఎఫ్ సీలు సేకరించాల్సి ఉంది. దీంతోపాటు మౌలిక వసతులైన భవనాలు, సైన్స్ అండ్ కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలు, ల్యాండ్ డాక్యుమెంట్లు తదితర వాటిని పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఎఫ్ఎఫ్ సీలు నామమాత్రంగా తనిఖీలు చేసి, చేతులు దులుపుకు




న్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. చాలా కాలేజీల్లో సిబ్బందికి తక్కువ జీతాలు ఇస్తున్నా.. ఎక్కువ ఇస్తున్నట్టు ఎఫ్ఎఫ్‌సీకి తెలిపాయి. తనిఖీల సమయంలో డమ్మీ ఫాకల్టీని తీసుకొచ్చి చూపించారని, ల్యాబ్‌లు కూడా అప్పటికప్పుడు ఏర్పాటు చేశారనే ఆరోపణలున్నాయి. పెద్ద కాలేజీల లిస్టులో ఉన్న గోకరాజు గంగరాజు ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన తనిఖీలపై ఆ కాలేజీ సిబ్బంది సీఎంతోతోపాటు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, జేఎన్టీయూకు ఫిర్యాదు చేశారు. కాలేజీల్లో ఫ్యాకల్టీ వివరాలను పరిశీలించలేదని, బయోమెట్రిక్ అటెండెన్స్ చూడలేదని లేఖలో పేర్కొన్నారు. ఫ్యాకల్టీకి జీతమే సక్రమంగా ఇవ్వలేదని, ఇంక్రిమెంట్లు ఇస్తున్నారా? లేదా? అనేది అధికారులు తనిఖీ చేయలేదని ఆరోపించారు. దీనిపై మరోసారి సమగ్రంగా విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి అన్ని కాలేజీల్లోనూ ఉన్నట్టు వారు ఆరోపిస్తున్నారు.

**విచారణ చేయించాలి**

రాష్ట్రంలోని టెక్నికల్ కాలేజీల్లో వేతన సంఘం జీతాలు అమలుచేయడం లేదు. కానీ, అలాగే చెల్లిస్తున్నట్టు కాలేజీలు టీఏఎఫ్ఆర్సీ, ఏఐసీటీఈ, ఎఫ్ఎఫ్ సీ టీమ్‌లకు తప్పుడు నివేదికలు ఇచ్చాయి. దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించాలి. ఫీజు రీయింబర్స్ మెంట్ రాలేదనే కారణంతో చాలా కాలేజీల్లో 2 నుంచి 6 నెలలుగా జీతాలివ్వడం లేదు. కొన్ని కాలేజీల్లో సిబ్బంది ఖాతాల్లో జీతాలు వేసి, మళ్లీ వెనక్కి తీసుకుంటున్నారు. జేఎన్టీయూ ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలపైనా సమగ్ర విచారణ చేసి, తప్పుడు నివేదికలు ఇచ్చిన కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**– సంతోష్ కుమార్, టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!



# ర్యాంకు 2 లక్షలు..
# అయినా సీటు!

- అడిగినంత ఇస్తే యాజమాన్య కోటా సీటు గ్యారెంటీ
- నాలుగేళ్ల కోర్సుకు రూ.25 లక్షల డిమాండ్
- ఎంబీబీఎస్ సీ కేటగిరీ ఫీజుతో సమానం
- ఇష్టారీతిన భర్తీ.. ప్రతిభావంతులకు అన్యాయం
- ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల డబ్బు యావ
- చోద్యం చూస్తున్న సాంకేతిక విద్యాశాఖ
- ఉన్నత విద్యా మండలి... అదే మౌనం

2

## ఈసెట్‌లో ఉల్టా పల్టా

- సీట్లు 25 వేలు... అర్హత సాధించింది 18 వేలే
- ఈసెట్ ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో దుస్థితి
- అటు ఇంజనీరింగ్ యాజమాన్య కోటాకు భారీ డిమాండ్

2

ఆంధ్రప్రభ


ఆంధ్రప్రభ సోమవారం 26 - 5 - 2025

# 2 లక్షల ర్యాంకు.. అయినా సీటు!

- నాలుగేళ్ల కోర్సుకు రూ.25 లక్షలు డిమాండ్
- ఎంబీబీఎస్ సీ కేటగిరీ ఫీజుతో సమానం
- ఇష్టారీతిన భర్తీ.. ప్రతిభావంతులకు అన్యాయం
- ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల డబ్బు యావ
- చోద్యం చూస్తున్న సాంకేతిక విద్యాశాఖ
- ఉన్నత విద్యా మండలిదీ అదే తీరు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి:** ఇంజనీరింగ్ యాజమాన్య కోటా ఫీజు వైద్య విద్య (ఎంబీబీఎస్) సీ-కేటగిరి ఫీజుతో పోటీ పడేలా పలువురు కళాశాల నిర్వాహకులు ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి పావులు కదుపుతున్నారు. ఇందుకు ప్రభుత్వం కూడా సమ్మతి తెలిపిందని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు బాహాటంగానే ప్రకటించుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇంజనీరింగ్ యాజమాన్య కోటా (బీ-కేటగిరి) సీట్ల భర్తీకి ప్రభుత్వం ఇంతవరకు తాజా మార్గ దర్శకాలను రూపొందించ లేదు. ఈ సీట్ల భర్తీకి ఏ తరహా నిబంధ నలు అమలు చేయాలన్న అంశానికి సంబంధించి కనీస చర్చలు కూడా ప్రారంభించ లేదు. మార్గదర్శకాలు రూపొం దించి పరిశీలన కోసం ప్రభు త్వానికి పంపిస్తే విద్యాశాఖా మంత్రి అధికారులతో సమా వేశమై యాజమాన్య కోటా సీట్ల భర్తీకి విధివిధానాలను రూపొందించి వాటిని ఉత్తర్వుల రూపంలో ప్రకటిస్తుంది. ఆ తర్వాత తెలంగాణ ఉన్నత విద్యా మండలి యాజమాన్య కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అయితే రాష్ట్రంలో ప్రధానంగా రాజధాని హైదరాబాద్‌తోపాటు, శివార్లలోని ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలు భారీ దోపిడీకి తెరలేపాయి. సాధారణంగా ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభమై రెండు విడతలు పూర్తయ్యాక యాజమాన్య కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ జారీ చేసే సంప్రదాయం ఎప్పటి నుంచో అమల్లో ఉంది. ఈ ఏడాది కూడా పాత విధానాన్నే పాటించాలని భావించింది. అయితే కొన్ని పేరొందిన కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లను జారీ చేయకముందు నుంచే యాజమాన్య కోటా సీట్ల భర్తీకి నడుం బిగించినట్టు సమాచారం. ఈఏపీ సెట్ ప్రారంభం లోపే మెజార్టీ కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, మిషన్ లెర్నింగ్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి డిమాండ్ ఉన్న కోర్సుల్లో దాదాపు సీట్లలన్నింటినీ భర్తీ చేసినట్టు ఉన్నత విద్యామండలికి ఫిర్యాదులు అందుతున్నాయి. పేరొందిన కొన్ని టాప్ కళాశాలలు సీట్లను బ్లాక్ చేసి పెట్టినట్టు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ మొదల య్యాక అందులో ప్రవేశాలు లభ్యం కాని విద్యార్థులు యాజ మాన్య కోటా సీట్లకు తమను ఆశ్రయించే అవకాశం ఉందని.. అప్పుడు రేటు పెంచి సీట్లను విక్రయించి సొమ్ము చేసుకోవచ్చు నన్న భావనతో యాజమాన్యాలు సీట్ల బ్లాకింగ్ అనే కొత్త విధానానికి శ్రీకారం చుట్టినట్టు ప్రచారం జరుగుతోంది.

## అమాంతం పెంచేసిన యాజమాన్య కోటా ఫీజు




తెలంగాణాలో పేరొందిన (టాప్) ఇంజనీరింగ్ కళాశాలల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు గత ఏడాది వరకు నాలుగేళ్ల ఫీజు డొనేషన్ కలిపి రూ. 10 నుంచి 15 లక్షలు వసూలు చేసేవారు. ఈ ఏడాది ఆ ఫీజును కాస్తా రూ. 25 లక్షల వరకు పెంచి నట్టు సమాచారం. ఎంబీబీఎస్ బీ-కేటగిరి వార్షిక ఫీజు 13 లక్షలు కాగా సీ-కేటగిరి ఫీజు 25 లక్ష లుగా నిర్ణయించారు. దీన్ని బట్టి చూస్తే ఇంజనీరింగ్ నాలుగేళ్ల ఫీజును ఎంబీబీఎస్ యాజ మాన్య కోటా ఫీజుతో సమానంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. యాజ మాన్య కోటా సీట్ల భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించింది. ఇలా చేస్తే తమ పప్పులు ఉడకవని, తమ ఆదాయానికి గండిపడుతుం దని భావించిన ఓ సామాజిక వర్గానికి చెందిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పాత విధానాన్నే కొనసాగించేలా చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. ఒకవేళ పాత పద్ధతిన యాజమాన్య కోటా సీట్లను భర్తీ చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేస్తే యాజమా న్యాలు ప్రతిభకు పాతర వేస్తారన్న విమర్శలున్నాయి. ఇంటర్మీడియెట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి ఈఏపీ సెట్‌లో ఆశించిన ర్యాంకు రాని పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు యాజమాన్య కోటాలో ప్రవేశం పొందుతామంటే యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులు చూసి బెంబేలెత్తు తున్న పరిస్థితి నెలకొని ఉంది. ఇంటర్మీడియెట్, ఈఏపీ సెట్‌లో ఎంత బాగా రాణించినా యాజమాన్య కోటా సీట్ల భర్తీలో విద్యార్థులకు కళాశాల నిర్వాహకులు చుక్కలు చూపిస్తు న్నారు. నిబంధనలు ప్రకారం బీ-కేటగిరి సీట్ల భర్తీకి యాజమాన్యాలు బహిరంగ ప్రకటన జారీ చేసి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. దరఖాస్తుదారుల్లో ఇంటర్, ఈఏపీసెట్ మార్కులు, ర్యాంకుల ఆధారంగా మెరిట్ లిస్టును సిద్ధం చేసి కళాశాల నోటీసు బోర్డులో, వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలి. ప్రవేశాల భర్తీకి తేదీలను ఖరారు చేసి అందుకు అనుగుణంగా ప్రవేశాలు నిర్వహించాలి. యాజమాన్యాలు ఈ నిబంధనలకు పాతరేసి భారీ ఎత్తున సొమ్ములు చెల్లించిన వారికే ప్రవేశాలను కట్టబెడుతున్నారన్న ఆరోపణలు వినవస్తు న్నాయి. యాజమాన్యాల అక్రమాలకు ఉన్నత విద్యామండలి కూడా మద్దతు ఇస్తుండడంతో కళాశాలల ఆగడాలకు అంతులేకుండా పోయిందన్న విమర్శలున్నాయి.